
www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 25 నవంబర్ 2022

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి : కలెక్టర్



సమీక్షిస్తున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

ప్రజాశక్తి-నెల్లూరు : భారత ప్రభుత్వం 2025 సంవత్సరం నాటికి టిబి రహిత దేశంగా చేయాలని లక్ష్యంగా నిర్దేశించగా, అందుకను గుణంగా జిల్లాను టి.బి రహిత జిల్లాగా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ముందస్తు ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు, జిల్లా టిబి కంట్రోల్ అధికారిని ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాలో టి.బి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై, ప్రధానమంత్రి టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం అమలుపై కలెక్టర్ చక్రధర్ బాబు, అధికారులతో సమీక్షించారు. ప్రధానమంత్రి టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, టిబి వ్యాధికి చికిత్స తీసుకుంటున్న చిన్నారికి కలెక్టర్ చక్రధర్ బాబు పోషకాహారాన్ని అందచేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పెంచలయ్య, జిల్లా టిబి కంట్రోల్ అధికారి డా. జి. వెంకట ప్రసాద్, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ చిరంజీవి, డి.పి.ఓ ధనలక్ష్మి, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, విద్యా శాఖ జె.డి. సుబ్బారావు, లైన్స్ క్లబ్, రోటరీ క్లబ్ పాల్గొన్నారు.

రాజకీయాల్లో ఒకరిపై ఒకరు చేసుకునే విమర్శలు శృతిమించి పాకాన పడ్డాయి. తమ నియోజకవర్గాల్లో విజయం సాధించడానికి ప్రతిపక్ష, అధికారపక్ష నేతలు చేసుకున్న విమర్శలు చేసుకున్నారు. అటు తరువాత కేసు కోర్టులకు చేరింది. కేసు కోర్టులో ఉండగా, దొంగలు చోరీ చేసిన ఫైళ్లు దొంగలించారు. పోలీసులు విచారణ సక్రమంగా జరగలేదంటూ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసును రాష్ట్ర హైకోర్టు సిబిఐకి అప్పగించింది. జిల్లా చరిత్రలో ఒక కేసు కేంద్ర విచారణ సంస్థలకు చేరడం ఇదే ప్రథమంగా ఉంది. కేసు సిబిఐకి అప్పగించడం శుభపరిణామంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తాను విచారణ కోరానని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు.

'కోర్టు' చోరీ కేసు సిబిఐకి..!

- జిల్లా చరిత్రలో తొలిసారి
- కాకాణి-సోమిరెడ్డి కేసు కేంద్ర స్థాయికి
- జిల్లాలో ఉత్కంఠ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జిల్లాలో రాజకీయాల్లో రోజు రోజుకు ప్రత్యేకంగా మారుతున్నాయి. ఎన్నో ఏళ్ల నుంచి రాజకీయాలు సాగుతున్నా, అధికార, ప్రతిపక్షపార్టీల విమర్శలు ఓ స్థాయి వరకే ఉండేవి. కేవలం రాజకీయ విమర్శలుగానే కనిపించేవి. వ్యక్తిగత కక్షల వరకు వెళ్లే పరిస్థితులు కనిపించలేదు. ఇటీవల కాలంలో ఒక నియోజకవర్గం రాష్ట్రంలో ప్రత్యేక స్థానం సంతరించుకుంది. సర్వేపల్లి నియోజకవర్గంలో టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వైసిపి నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి మధ్య వచ్చగడ్డేస్తే భగ్గుమంటోంది. రాజకీయ విమర్శలు కాస్త వీరిద్దరి మధ్య వ్యక్తిగత కక్షల వరకు వెళ్లాయి. వీరే కాకుండా ఆయా పార్టీ చోటా నాయకులు పత్రికల్లో రాయలేని భాషతో చిన్నా పెద్దా తేడా లేకుండా విమర్శలు గుప్పించారు. ఇది మీడియాలో రావడంతో సర్వేపల్లి నియోజకవర్గం రాష్ట్రంలో కీలకంగా మారింది. సోమిరెడ్డి ఇప్పటికే పలుమార్లు ఓటమి చెందడంతో ఆయనను చులకనగా మాట్లాడడం, ఆపార్టీ నేతలు చేస్తున్నారు. ఇదే క్రమంలో 2017లో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆయనపై అనేక విమర్శలు చేశారు. సింగపూర్, మలేషియాలో సోమిరెడ్డికి బినామీ పేర్లతో కోట్లు ఉన్నాయని, ఆయన భార్య కుమారుల పేరు వేల కంపెనీల్లో డైరెక్టర్లుగా ఉన్నారని విమర్శించారు. పలు డాక్యుమెంట్లు మీడియా ముందుంచారు. ఈ పత్రాలు నకిలీవని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అప్పట్లో పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టారు. దీనిని విచారించిన పోలీసులు కేసు నమోదు చేశారు. ఫోర్జరీ కేసు పెట్టారు. ఈ కేసు కోర్టులో ఉంది.

"కోర్టు"లో చోరీ కేసు సిబిఐకి..!

సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై పెట్టిన ఫోర్జరీ కేసు నెల్లూరులోని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టులో ఉంది. ఈ ఏడాది ఏప్రిల్ 14న దొంగలు పడి కోర్టులో చోరీ చేశారు. బీరువాలోని ఆ కేసుకు సంబంధించి ఫైళ్లు ఎత్తుకెళ్లారు. ఎస్‌పి విజయారావు తనిఖీ నిర్వహించారు. చిన్న బజారు పోలీసు స్టేషన్‌లో ఐపిసి సెక్షన్ 457, 380 కింద కేసు నమోదు చేశారు. ఆ సమయంలో పోలీసు డాగ్స్ రాకపోవడం, వేలి ముద్రలు స్వీకరించకపోవడం, పోలీసులు ఈ కేసు దొంగల పనిగా చెప్పడంతో ప్రిన్సిపల్ జడ్జి హైకోర్టుకు ఫిర్యాదు చేశారు. ఈ కేసును సుమోటాగా తీసుకొని విచారణ జరుపుతున్నారు. అందులో భాగంగా గురువారం హైకోర్టు చీఫ్ జస్టిస్ పికె మిశ్రా ఈ కేసును సిబిఐకి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం తరఫున న్యాయవాదిని, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తరఫు న్యాయవాది విచారణకు హాజరయ్యారు. వాదనలు విన్న హైకోర్టు చీఫ్ జస్టిస్ జిల్లా చరిత్రలో ఇప్పటి వరకు జరగని స్థాయిలో హైకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. జిల్లా చరిత్రలో కోర్టులో దొంగతనం జరగడం, ఒక కేసు సిబిఐ స్థాయికి వెళ్లడం ఇదే ప్రథమం. ఏం జరుగుతుందోననే ఉత్కంఠ నెలకొంది. రాష్ట్ర స్థాయి విచారణ సంస్థలకు ఇస్తే ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందని భావించి హైకోర్టు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

కోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా..



రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నా. నెల్లూరు కోర్టులో జరిగిన కేసులో నాపై అనేక ఆరోపణలు చేశారు. టిడిపి నేతలు కొందరు సిబిఐ విచారణ కోరారు. హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగింది. నా లాయర్ కోర్టుకు వెళ్లి ఏ రకమైన విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే చెప్పింది. నేను, రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరాలు చెప్పలేదు. మేమే సిబిఐ విచారణ కోరాం. హైకోర్టు సిబిఐ విచారణ జరపమని ఆదేశించింది. ఈ కేసులో నాకు ఎలాంటి సంబంధం లేదు. రేపు జరిగే విచారణలో వాస్తవాలు బయటకొస్తాయి. ప్రజా జీవితంలో ఉండే ఎవరైనా సరే, విచారణ చేయాల్సిందే. చంద్రబాబు వలే సిబిఐ విచారణ వద్దని కోర్టును ఆశ్రయించలేదు. చంద్రబాబుకు ధైర్యం ఉంటే సిబిఐ విచారణ కోరాలి.

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

జిల్లా చరిత్రలో ఇదే ప్రథమం



రాష్ట్ర హైకోర్టు తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైంది. జిల్లా చరిత్రలో కోర్టులో దొంగతనం జరగడం, అందులో ఒక ఎంఎల్‌ఎ ఉండడం, దానిని హైకోర్టు సుమోటా తీసుకోవడం తెలిసిందే. హైకోర్టు సిబిఐ విచారణ కోరడం మంచి నిర్ణయం. దీంతో దోషులు ఎవరో తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, కాకాణి అనుమతి కోర్టుకు అవసరం లేదు.

సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

పాఠ్యపుస్తకాల పంపిణీలో ప్రభుత్వం విఫలం : ఎస్‌ఎఫ్‌ఐ



ప్రజాశక్తి-నెల్లూరు :పాఠ్య పుస్తకాల పంపిణీలో ప్రభుత్వం విఫలమైందని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు విమర్శించారు. గురువారం స్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో రూరల్ ఎస్‌ఎఫ్‌ఐ 7వ మహాసభ నిర్వహించారు. తొలుత ముత్తుకూరు గేట్ సెంటర్ నుంచి జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం వరకు విద్యార్థులతో భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం జెట్టిశేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో మహాసభను ప్రారంభించారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు మాట్లాడుతూ ఈ ఏడాది విద్యాసంవత్సరం దాదాపుగా పూర్తి కావస్తున్నా ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ప్రభుత్వం అందజేయకపోవడం దారుణమన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు కనీస (మౌళిక) వసతులు సైతం ఈ ప్రభుత్వం కల్పించడంలో విఫలమైపోయిందన్నారు. ఈ సమస్యలన్నింటిపై పోరాటం చేసి పరిష్కరించేందుకు రూరల్ డివైఎఫ్ఐ కమిటీతో కలిసి ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు మహాసభల్లో తీర్మానం చేశారు

ఎస్‌ఎఫ్‌ఐ రూరల్ నూతన కమిటీ ఎన్నిక

ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్ను కున్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా సంతోష్ సుకుమార్ ,ఉపాధ్యక్షుడుగా సహాయ కార్యదర్శులుగా వైష్ణవి శివ శంకర్ సిసింద్రీ సనత్ తేజ చక్రి వంశీ మదన్ ఎన్నికయ్యారు. మరో 18 మందితో కమిటీ ఏర్పాటైంది.



ఎస్‌ఎఫ్‌ఐ రూరల్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు

హెల్త్ వర్కర్‌కు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-నెల్లూరు :నెల్లూరు నగర పాలక సంస్థలో పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న చౌటూరు శ్రీరాములు కు మేస్త్రీ గా ప్రమోషన్ ఉద్యోగోన్నతి కల్పిస్తూ కమిషనర్ హరిత ఉత్తర్వులు జారీచేశారు. గురువారం ఈ మేరకు ఉద్యోగోన్నతి ఉత్తర్వులను కమిషనర్ చేతుల మీదుగా శ్రీరాములు అందుకున్నారు. షెడ్యూల్ ట్రైబ్స్ పదోన్నతుల జాబితా, విద్యార్హతలను అనుసరించి పదోన్నతి కల్పించామన్నారు. కమీషనర్ నుంచి ఉత్తర్వులు స్వీకరించిన చౌటూరు శ్రీరాములకు పబ్లిక్ హెల్త్ విభాగంలో మేస్త్రీ విధులు కల్పించాలని సంబంధింత శానిటరీ అధికారికి సూచించారు.

ఎపి జెన్కో ప్రయివేటీకరణ టెండర్లు రద్దు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ఎపి జెన్కో (శ్రీదామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రం) ప్రయివేటీకరణ టెండర్లను రద్దు చేయాలని,ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలంటూ ఏపి జెన్కో ఎండి కె.శ్రీధర్, ఎస్ డి ఎస్ టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ నాగరాజులకు పరిరక్షణ కమిటీ నాయకులు వినతిపత్రం అందజేశారు. గురువారం ఎపి జెన్కో పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం .మోహన్ రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ,సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కె రాంబాబు , ఏఐఎఫ్టియున్యూ నాయకులు పి. యానాదయ్య అధికారులను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో థర్మల్ విద్యుత్తు ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు ఇచ్చిన భూ నిర్వాసితులకు 476 శాశ్వత ఉద్యోగాలు ఇవ్వాలని, మొత్తం 1100 మంది కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, పనిలో నుంచి తొలగించిన జెన్కో జేఏసీ జనరల్ సెక్రెటరీ , కాంట్రాక్ట్ కార్మికుడు కలుతూరి రవిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల తరలింపు, పునర్నిర్మాణం, కాలుష్యం తదితర నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

మ్యూజియం సందర్శన

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రతి విద్యార్థికి చారిత్రక స్పృహ ను అలవరుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఏదైనా, ఎక్కడైనా సాంస్కృతిక విధ్వంసం జరుగుతుంటే దానిని అడ్డుకొని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా రాష్ట్ర పురావస్తు , ప్రదర్శన శాలల శాఖ సహాయ సంచాలకులు జి.గంగాదర్ అన్నారు. గురువారం జిల్లా టూరిజం శాఖ, జిల్లా మైనార్టీ శాఖ సూచనల మేరకు నగరంలోని ఆటోనగర్ ప్రాంతంలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల (మైనార్టీ–బాలురు) విద్యార్థులు మ్యూజియంను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రదర్శన శాలల శాఖ సహాయ సంచాలకులు జి.గంగాదర్ మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ వారోత్సవాలు నవంబరు 19 నుంచి 25 వరకు నిర్వహిస్తున్నామన్నారు. మ్యూజియంలో ఉన్న వారసత్వ కట్టడాల గురించి విద్యార్థులకు వివరించారు. గురుకుల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, మ్యూజియం సిబ్బంది పాల్గొన్నారు.



పొదుపు మహిళల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి -గుడ్లూరు : డ్వాక్రా పొదుపు సంఘాల్లో పనిచేసేందుకు నూతన విఒల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పేర్కొన్నారు. గుడ్లూరు వెలుగు కార్యాలయంలో ఎపిఒ అశోక్ అధ్యక్షతన డ్వాక్రా పొదుపు సంఘాలు సభ్యులతో అవగాహన సదస్సు గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్‌ఎ మాట్లాడుతూ మూడేళ్ల సర్వీసు దాటిన విఒల స్థానంలో నూతన విఒలను ఎంపిక చేయాలన్నారు. ఎంపిక పారదర్శకంగా ఉండాలన్నారు.

విరాళాలు సేకరణ

ప్రజాశక్తి -కందుకూరు :కేంద్ర హోం మంత్రిత్వ శాఖ లోని సామాజిక సద్భావన ఫౌండేషన్, న్యూ ఢిల్లీ వారి సూచన మేరకు స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సామాజిక సద్భావన ప్రచార వారోత్సవాలు నవంబర్ 19 నుంచి 25 వరకు నిర్వహిస్తునట్లు ప్రిన్సిపాల్ రవి కుమార్ తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరు కులమత భేదాలు విస్మరించి, సామరస్యంగా, సహద్భావంతో కలిసిమెలసి జీవించాలనేదిఈ కార్యక్రమం ఉద్దేశ్యమం అన్నారు. దీనిలో భాగంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పట్టణ ప్రజల నుంచి విరాళాలు సేకరించారు. విరాళాలు మొత్తం రూ.8302 జాతీయ సద్భావన ఫౌండేషన్ కి పంపించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కే మాలకొండయ్య, డాక్టర్ సిహెచ్ శంకర్రావు తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. విరాళాలు సేకరించిన విద్యార్థులను అభినందించారు.

తాగునీటి కోసం నిధులు మంజూరు

ప్రజాశక్తి -గుడ్లూరు :మండలంలో 8 గ్రామాలకి ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందించే పథకానికి మూడు కోట్ల 16 లక్షలు నిధులు మంజూరైనట్లు ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి గురువారం తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జలజీవన్ పథకం కింద ఇంటింటికి కులాయి కలెక్షన్లు నిర్మించి ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తామన్నారు. మండలంలోని పూరేటిపల్లి, శాంతినగర్ గుడ్లూరు ,దప్పలంపాడు, పడకండపాడు, అడవి రాజుపాలెం ,రావూరు, గుండ్లపాలెం గ్రామాలకు జలజీవన్ పథకం కింద త్రాగునీరు అందించి పథకానికి త్వరలో పనులు ప్రారంభించను న్నట్లు ఎంఎల్ఎ తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ డిఇ ఏ ఈ రాజశేఖర్, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ శ్రీని వాసులు, జెడ్పిటిసి కెబాపిరెడ్డి, ఎంపిపి పులి రమేష్ , మారుతీ రావు పాల్గొన్నారు.

పశువులకు వైరస్ బెడద


ప్రజాశక్తి - కందుకూరు : మండలంలోని గుడ్లూరు గ్రామంలో పశువుల పోషకలకు మరో కొత్త వైరస్ భయాందోళనకు గురిచేస్తుంది. అంతుచిక్కని వైరస్‌కు ఎద్దులు తీవ్ర ఇబ్బందులకు గురై ప్రాణాపాయ స్థితికి చేరుకుం టున్నాయి. ఈ వైరస్ ను మొదటి దశలోనే అడ్డుకోకపోతే వాటిపై ఆశలు వదులుకోవాల్సిందే అంటూ మరికొందరు భాధితులు స్పష్టంగా తెల్చిచెప్తున్నారు. అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో వైరస్ నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ముందస్తు అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి-నెల్లూరు :విద్యుత్ లైన్లకు అతి చేరువలో భవన నిర్మాణ పనులు నిర్వహించే సమయంలో యజమానులు, కార్మికులు నిర్లక్ష్యంగా వ్యవహరిం చకుండా కరెంట్ సిబ్బందికి ముందస్తు సమాచారం అందజేసి అనుమతులు తీసుకోవడం వల్ల విద్యుత్ ప్రమాదాలను నివారించడం సాధ్యమౌతుందని విద్యుత్ శాఖ నగర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.సోమశేఖర్ పేర్కొన్నారు. గురువారం విద్యుత్తు భవన్‌లోని నగర ఎఈ ఛాంబర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. విద్యుత్ ప్రమాదాలను నిలువరించేందుకు వినియో గదారులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యుత్ శాఖ నుంచి ఎటువంటి అనుమతి లేకుండా ఇతరులు ఏవరైనా పోల్స్ ఎక్కినా, ఆ సమయంలో ప్రమాదం జరిగినా విద్యుత్ సంస్థ కు ఎటువంటి సంబంధం లేదన్నారు.

కొనసాగిన 'గడపగడపకు మన ప్రభుత్వం'

పజాశక్తి -పొదలకూరు : పొదలకూరు పంచాయతీ పరిధిలో తొమ్మిది రోజుల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రూ. 10. 80 కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు చేశామని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు పంచాయతీలో 9వ రోజు గురువారం సాయంత్రం ఆయన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎసినగర్, టీచర్స్ కాలనీల్లో కొన సాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎసి నగర్‌లోని ఎస్‌సి బాధ అనేక సందర్భాల్లో అరణ్య రోదనగా మిగిలిపోతే తాను అధికారంలోకి వచ్చాక నిధులు మంజూరు చేసి ఈ కాలనీకి వెళ్లే దారికి సిమెంట్ రోడ్డు వేయించానన్నారు. జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ, సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, వైసిపి నాయకులు గోగిరెడ్డి గోపాల్ రెడ్డి, కోణం చిన్న బ్రహ్మయ్య, పెద్దమల రమణారెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, శివారెడ్డి, లక్ష్మీనారాయణ, సోమ భాస్కర్, మద్దిరెడ్డి రమణారెడ్డి, మొలబంటి శేఖర్, ఆర్. జయమూర్తి రెడ్డి, సిద్ధి మస్తాన్ ఉన్నారు.



మంత్రి కాకాణికి ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

రైతుల ప్రయోజనాలే ముఖ్యం : కాకాణి



మాట్లాడుతున్న మంత్రి 'కాకాణి'

ప్రజాశక్తి -వెంకటాచలం

ఎన్నిక కష్టాలు, నష్టాలు ఎదురైనా రైతు ప్రయోజనాలే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తుం దని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని రామదాసు కండ్రిగ,ఇడిమేపల్లి పరిసర గ్రామాల్లోని 5 వేల ఎకరాలకు సాగునీరు అందించిన సందర్భంగా రామదాసు కండ్రిక గ్రామంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మంత్రి కాకాణి మాట్లాడారు. తొలుత గ్రామస్తులు, ఇరిగేషన్ అధికారులతో కలసి రామదాసు కండ్రిక చెరువును పరిశీలిం చారు. పెన్నమ్మ నీటితో నిండుకుండలా ఉన్న చెరువును చూసి ఆనందించారు. ఆయకట్టు వివరాలను అధికారుల ద్వారా తెలుసు కున్నారు. మంత్రిని గ్రామ పొలిమేరలో గుర్రపు బండి ఎక్కించి తోడుకెళ్లారు. అనంతరం రైతులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో మంత్రి కాకాణి మాట్లాడారు. చిన్న సన్నకారు రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించి, ఎన్నో వ్యయ ప్రయా సాలను అధిగమించి రైతులకు సాగునీరందించామన్నారు. రామదాసు కండ్రిక మాజీ సర్పంచ్ షాజహాన్, మాజీ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ వేమిరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. సర్పంచ్ నాజునీ , ఉప ఎంపీపీ కోదండ రామిరెడ్డి, మాజీ జెడ్పిటిసి మందల వెంకట శేషయ్య ,ఇరిగేషన్ ఇ ఇ నాగరాజు, ఏ ఈ సుధీర్ తహశీల్దార్ నాగరాజు పాల్గొన్నారు.


'యాంటీబయాటిక్ మాత్రలు అధికంగా వాడొద్దు

ప్రజాశక్తి-నెల్లూరు : వైద్య నిపుణుల సలహాలు, సూచనల మేరకు యాంటి బయాటిక్స్ వాడాలని, ఇష్టానుసారంగా వాడటం ప్రమాదకరమని నారాయణ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం నారాయణ మెడికల్ కాలేజీ వైద్యశాలలో యాంటిబయాటిక్స్ వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. నారాయణ వైద్యశాల సూపరింటెండెంట్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నవంబరు 17వ తేది నుంచి 24వ తేదీ వరకు 'వరల్డ్ యాంటమైక్రోబయల్' అవగాహన వారంగా ప్రకటించిన నేపథ్యంలో ఈ కార్యక్రమం నారాయణ వైద్యశాలలో నిర్వహిస్తున్నామన్నారు. వైద్యుడి సూచన, సలహ మేరకు యాంటిబయాటిక్స్ పూర్తి కోర్స్ వాడాలని, అర్ధాంతరంగా నిలిపివేయడం ఆరోగ్యకరం కాదన్నారు. వైద్యుని సలహా లేకుండా ఇతరులు వాడిన వాటిని వాడటం, కాలం చెల్లిన వాటిని వినియోగించడం అత్యంత ప్రమాదకరమన్నారు. యాంటిబయాటిక్స్ వాడే ముందు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నారాయణ మెడికల్ కళాశాల డీన్ డాక్టర్ ఎస్‌పి రావ్ మాట్లాడుతూ కోవిడ్ సమయం తరువాత ప్రపంచ వ్యాప్తంగా యాంటిబయాటిక్స్ వినియోగం అధికమైపోయిం దన్నారు. ఈ విధంగా వాడటం అత్యంత ప్రమాదకరమన్నారు. నారాయణ వైద్యశాల వైద్యులు, సిబ్బంది, వైద్యవిద్యార్థులు బ్లూ దుస్తులు ధరించి పాల్గొని చివరగా బ్లూ బెలూన్స్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ వైద్యశాల డిప్యూటి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్ హరీష్, అసిస్టెంట్ మెడికల్ సూపరిం టెండెంట్ డాక్టర్ జితేంద్ర, డాక్టర్ నరసింహారెడ్డి, ఆపరేషన్స్ హెడ్ డి.రామారావు, డాక్టర్ ప్రభాకర్, ఏజిఎం సిహెచ్ భాస్కర్‌రెడ్డి, రమ్య, వివిధ భాగాలకు చెందిన ప్రొఫెసర్లు పాల్గొన్నారు.



కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి : సిఐటియు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రతిఘటించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జివిబి కుమార్ పిలుపునిచ్చారు. వలేటివారిపాలెం మండల సిఐటియు ఐదో మహాసభ స్థానిక ఎంఇఒ కార్యాలయం ఆవరణలో ఆర్ సరస్వతి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రయివేటీకరణ చేస్తూ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు. పని భద్రత లేదని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విఫరీతంగా పెరిగాయని, దీంతో కార్మికులు, ప్రజలపై మోయలేని భారం పెరిగిందని దుయ్యబట్టారు. అంగన్‌వాడీలు, ఆశాలు, స్కీంవర్కర్లపై పనిభారం పెరిగిందని, శ్రమకు తగ్గ వేతనం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, ప్రజావ్యతిరేక ఉద్యోగ వ్యతిరేక పరిపాలనకు వ్యతిరేకంగా అన్నిరంగాల ప్రజలు ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. డిసెంబర్ 11,12వ తేదీల్లో ఆత్మకూరులో జరిగే సిఐటియు జిల్లా 11వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మికసంఘం నాయకులు ఎం సుబాను, అంగన్‌వాడీలు, ఆశలు, విఆర్ఎలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జివిబి కుమార్

నూతన కమిటి ఎన్నిక :మండల అధ్యక్షులుగా పి భారతి, ఉపాధ్యక్షులుగా ఎం జయలక్ష్మి, బి మురళి, ఎన్ చంద్రశేఖర్, కార్యదర్శిగా సాదు చెన్నకేశవులు, సహాయ కార్యదర్శులుగా ఆర్ సరస్వతి, ఎల్ రామారావు, జి ఆదిలక్ష్మి, ట్రెజరర్‌గా నేలకూరి వెంకటేశ్వర్లు, కమిటి సభ్యులుగా నక్కా కోటేశ్వరరావు, ఎన్ కోటేశ్వరమ్మ, జి జ్యోతి, పి సంపూర్ణ, కె చెంచులక్ష్మి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కుమార్ ప్రకటించారు.

చంద్రబాబుతో 'ఇంటూరి' భేటీ

ప్రజాశక్తి -కందుకూరు : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుని మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కందుకూరు నియోజ కవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు గురువారం కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన చంద్రబాబు దష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా రామాయపట్నం పోర్టుకు సంబంధించి వైసిపి ప్రభుత్వం, రైతులను మభ్యపెట్టి భూసేకరణ జరుపుతోందని తెలిపారు. పోర్టు నిర్మాణానికే కాకుండా, పరిశ్రమల ఏర్పాటు పేరుతో రైతుల నుంచి అదనంగా 3 వేల ఎకరాలకు పైగా సేకరిస్తున్నట్లు చెప్పారు. భూములకు నష్టపరిహారం విషయంలోనూ రైతులను మోసం చేస్తూ, మరోవైపు వ్యాపారులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని నాగేశ్వరరావు తెలిపారు. రాళ్లపాడు ప్రాజెక్టు ఎడమ కాలువ నిర్మాణానికి టిడిపి హ యాంలో రూ.37 కోట్లు మంజూరు చేయగా, వైసిపి ప్రభుత్వం నిధులు నిలిపి వేసిందని నాగేశ్వరరావు తెలిపారు. టిడిపి అధికారంలోకి రాగానే సమస్యలన్నీ ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు.



చంద్రబాబుతో మాట్లాడుతున్న ఇంటూరి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి -గుడ్లూరు : జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ 100శాతం అంది స్తామని ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు.గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్ర మంలో భాగంగా మండలం లోని చిన్నలాటరపి జానకంపేట గ్రామాల్లో గురువారం ఎంఎల్‌ఎ పాల్గొని మాట్లాడారు. గడిచిన మూడేళ్ల కాలంలో జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందజేసిన వివరాలు సంబంధించిన పత్రాలు ఎంఎల్‌ఎ అందజేశారు. స్థానిక సచివాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. జెడ్పిటిసి కె బాపిరెడ్డి , ఎంపిపి పులి రమేష్ ,వైసీపీ మండల కన్వీనర్ కాపు లూరి కష్ణ యాదవ్ , తహశీల్దార్ లావణ్య, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ శ్రీని వాసులు ,వైతాధికారి డాక్టర్ మారుతీ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ రాజశేఖర్ ఉన్నారు.




'అచ్చెన్న'తో ఆక్వా రైతులు భేటీ

ప్రజాశక్తి -కందుకూరు :టిడిపి కేంద్ర కార్యాలయంలో ఇదేం ఖర్మ ఆక్వా రైతాంగానికి అన్న పేరుతో గురువారం సదస్సు జరిగింది. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఇతర ముఖ్య నేతలు సదస్సుకు హాజరయ్యారు. కందుకూరు నియోజకవర్గం నుంచి పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు ఉలవపాడు మండలానికి చెందిన 30 మంది ఆక్వా రైతులు ఈ సదస్సుకు తరలి వెళ్లారు. ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఉలవపాడు మండలం పెదపట్టపాలెం గ్రామ నాయకులు ఆవుల రామ్మూర్తి, సోమ య్య, కొండూరు జయరాం, ఆవుల వాసు, ప్రళయ కావేరి రామ్మూర్తి, వాయల జయరాం, ఊటుకూరు రాంబాబు, వాయిల పోలయ్య, కాటంగారి సురేష్, టి. విజయ్, వాయిలవాసు, కొండూరు వెంకటేశ్వర్లు,పి అంకయ్య పాల్గొన్నారు.

'డిఆర్‌డిఎ'కు 'స్కాచ్' అవార్డు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో నిరుపేదలు ఆర్థికాభివృద్ధి చెందేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సహకారంతో చేపట్టిన 'పెరటికోళ్ల పెంపకం'కు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన 'స్కాచ్' అవార్డు దక్కిందని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ కెవి. సాంబశివారెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని డిఆర్‌డిఎ కార్యాలయంలో పిడి ఛాంబర్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మూడు అవార్డులు కైవసం చేసుకుందన్నారు. వాటిలో రెండు బంగారు , ఒక సిల్వర్ అవార్డులు న్నాయన్నారు. సిల్వర్ అవార్డు జిల్లా డిఆర్‌డిఎ విభాగానకి వచ్చిందన్నారు.




డిఆర్‌డిఎ పీడీ కెవి సాంబశివారెడ్డి

కప్పరాళ్లతిప్పలో పరివర్తన 2.0 :జిల్లాలో నాటుసారా.. గంజాయి వంటి మాదక ద్రవ్యాల తయారీ, విక్రయాలు చేస్తున్న వారి జీవన విధానంలో మార్పు తీసుకొచ్చేందుకు, జనజీవన స్రవంతిలో కలిసేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా 'పరివర్తన 2.0' కార్యక్రమాన్ని బోగోలు మండలం కప్పరాళ్ళతిప్పలోనిర్వహిస్తున్నట్లు డిఆర్‌డిఏ పిడి కెవి సాంబశివారెడ్డి పేర్కొన్నారు.

అవినీతి నిర్మూలనకు కంట్రోల్ రూమ్ :జిల్లాలోని స్వయం సహాయక సంఘాల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు విధులు నిర్వహిస్తున్న విఓఏలు, సిసిలు అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు, ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో వాటిని నిలువరించేందుకు జిల్లా కేంద్రంలో ఒక కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నట్లు డిఆర్‌డిఏ పిడి కె.విసాంబశివారెడ్డి తెలిపారు. 9000278477 నెంబర్‌కు అవినీతి అక్రమాలపై ఫిర్యాదు చేయవచ్చున్నారు.

'ప్రకాశం' మెకానికల్ విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

ప్రజాశక్తి -కందుకూరు :ప్రకాశం ఇంజనీ రింగ్ కళాశాల రెండో సంవత్సరం మెకానికల్ బ్రాంచి విద్యార్థులు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి యాజమా న్యంలోని పెరల్ డిస్టిలరీ ప్రయివేట్ లిమిటెడ్ పారిశ్రామిక సందర్శనకు వెళ్లినట్టు కరస్పాండెంట్ కంచర్ల రామయ్య గురువారం తెలిపారు. ముగ్గురు మెకానికల్ లెక్చరర్ల ఆధ్వర్యంలో ఈ పరిశ్రమల సందర్శన ద్వారా విద్యార్థులు ఆధునిక పద్ధతులలో నీటి శుద్ధి విధానాన్ని పరిశీలించారన్నారు. వృథా అవుతున్న నీటితో మొక్కల పెంపకం, యంత్రాల పరిశుభ్రతకు వినియోగించడం తమను ఆకట్టుకుందని విద్యార్థులు పేర్కొన్నారు. హెచ్.ఆర్ మేనేజర్ శ్రీనివాసరావు, క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్ సునీల్ బాబు, వాటర్ ప్లాంట్ వినియోగపు ఇంజనీర్ సుబ్బారావు ఆయా యంత్రాల పనితీరు, ఉత్పత్తులను తమకు విశదీకరించారని విద్యార్థులు కతజ్ఞతలు తెలిపారు. మెకానికల్ అధ్యాపకులు డాక్టర్ జి.వి.పున్నారావు, ఎన్.సతీష్ కుమార్, సంపత్ కుమార్ లు పాల్గొన్నారు. శుద్ధి అయిన నీటితో లిక్కర్ తయారీ విధానాన్ని కూడా విద్యార్థుల పరిశీలించారు. టర్బైన్ యంత్రాలుతో విద్యుత్ ఉత్పత్తి విధానాన్ని నిశితంగా అధికారులు వివరిం చినట్లు విద్యార్థులు లావణ్య, హారిక, ఫకీరయ్య, నరేంద్ర పేర్కొన్నారు. దీనిపై వీడియో(పిపిటి) రూపొందించడంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.రవీంద్రబాబు సహకారం అందించారని వెల్లడించారు.



పెరల్ డిస్టిలరీ పరిశ్రమను సందర్శించిన ప్రకాశం విద్యార్థులు

కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు: పిడిఎఫ్ ఎంఎల్సీ అభ్యర్థి మిరియాల వెంకటేశ్వర్ రెడ్డి గురువారం కోవూరు లో పర్యటించి అనేక ప్రాంతాలలో గ్రాడ్యుయేట్లను కలిసి ప్రథమ ప్రాధాన్యత ఓటుని అభ్యర్థించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ ఖాజావలి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలో 60 వేల కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అందర్నీ రెగ్యులర్ చేయాలని, పంజాబ్, రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్‌లో వలె ఉద్యోగుల, ఉపాధ్యాయుల సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం అన్న హామీ ఊసే లేదన్నారు. సిపిఎస్ మ్యాచింగ్ గ్రాంట్ దాదాపు 4000 కోట్ల గత జనవరి నుండి ఎన్ఎస్‌డిఎల్‌కు చెల్లించకుండా ప్రభుత్వం వాడుకోవడం గర్హనీయమన్నారు. కెజిబివి టీచర్లకు మినిమం టైం స్కేల్ వర్తించేలా చర్యలు తీసుకోవాలని, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ స్కూళ్లలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, వారి పీఎఫ్ ఏపీజీఎల్ఐ లోన్లు, క్లైయిమ్స్, దాదాపు 1875 కోట్లు మొత్తం పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణమే చెల్లించాలని కోరారు. ఉపాధ్యాయులకు ఇచ్చిన ప్రమోషన్ వెంటనే అమలు జరిపి, బదిలీల షెడ్యూల్ ప్రకటించాలన్నారు. రేపు ఎంఎల్‌సి ఎన్నికల్లో గెలిపిస్తే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగుల కోసం నిరంతరం ఉద్యోగ సంఘాలతో కలిసి పోరాటం జరిపి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, శేఖర్ బాబు, మహిళా కార్యదర్శి భరణి, సుబ్బారావు, ఆనంద్, సిఐటియు నాయకులు శేషయ్య తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి వెంకటేశ్వర్రెడ్డి

రాష్ట్రస్థాయి పాలిటెక్ ఫెస్ట్‌కు 18 ప్రాజెక్టులు

ప్రజాశక్తి-కావలి: స్థానిక ప్రభుత్వ కళాశాల రుద్రకోటలో గురువారం నుంచి విజయవాడలో జరుగుతున్న 'స్టేట్ టెక్ ఫెస్ట్ 'నకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కావలి నుంచి నాలుగు ప్రాజెక్టులు,ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్,ఇంజనీరింగ్ సెక్షన్ నుండి ఎంపికయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ సుధీర్ కుమార్ ప్రియా తెలిపారు. కావలిలో జరిగిన నెల్లూరు రీజనల్ పాలిటెక్ ఫెస్ట్‌లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలో రీజియన్ కు చెందిన ప్రయివేటు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుంచి 18 నమూనాలను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారన్నారు. విజయవాడ లబ్బీపేటలోని ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్‌లో గురువారం నుంచి మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి ప్రదర్శన ఉంటుందన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సత్యనారాయణ ప్రారంభించారని తెలిపారు. ఇక్కడ గెలుపొందిన ప్రాజెక్టులకు ప్రథమ బహుమతిగా లక్ష రూపాయలు ద్వితీయ బహుమతి రూ.50వేలు తృతీయ బహుమతిగా రూ.25వేలు అందజేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కావలి నుంచి నాలుగు ప్రాజెక్టులు, ప్రభుత్వ కళాశాల నెల్లూరు నుంచి నాలుగు ప్రాజెక్టులు, మహిళా ప్రభుత్వ కళాశాల నెల్లూరు నుంచి మూడు ప్రాజెక్టులు, ప్రభుత్వ కళాశాల సెరామిక్ టెక్నాలజీ గూడూరు నుంచి రెండు ప్రాజెక్టులు, అల్ హందా ప్రయివేట్ కళాశాల, నెల్లూరు నుంచి రెండు ప్రాజెక్టులు, గీతాంజలి ప్రయివేట్ కళాశాల నుంచి రెండు ప్రాజెక్టులు, శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజ్ నెల్లూరు నుంచి ఒక ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాయని తెలిపారు.



18వ వార్డులో సిపిఎం పర్యటన

ప్రజాశక్తి-కావలి: స్థానిక తుఫాన్ నగర్ 18వ వార్డులోని ఆటో సెంటర్, పొట్టి శ్రీరాములు స్కూల్ సెంటర్, మసీదు ప్రాంతాలలో గురువారం సిపిఎం నాయకులు పర్యటించారు. అక్కడ రోడ్లపై చుట్టుపక్కల నీళ్లు, చెట్లు కలిగి ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. ప్రజల ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పి.పెంచలయ్య మాట్లాడుతూ వార్డులో సక్రమంగా రోడ్లు డ్రైనేజీ లేనందున వర్షాలు కురిసినప్పుడు రోడ్లు చుట్టుపక్కల నీళ్లు నిలబడి ఉన్నందున ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవట్లేదని, దీనివలన దోమలు విపరీతంగాపెరిగి ప్రజా ఆరోగ్యం దెబ్బతినే పరిస్థితి ఉందన్నారు. మున్సిపల్ అధికారులు కాలువలలో పిచికారి, నైట్ దోమల ఫాగింగ్ నీళ్లు ఉన్న దగ్గర ఆయిల్ బాల్స్ వారానికి ఒకసారి రోడ్డు పక్కన బ్లీచింగ్ వేయాల్సి ఉన్నప్పటికీ పట్టణంలోఎక్కడా ఇది జరగటంలేదన్నారు. అధికారుల నిర్లక్ష్యం వలన ప్రజలకు రకరకాలు అంటూ వ్యాధులకు గురయ్యే పరిస్థితి ఉన్నదన్నారు.ప్రజా ఆరోగ్యం కాపాడేందుకు మున్సిపల్ కమిషనర్, ముఖ్యంగా ఆరోగ్య శాఖ జోక్యం కల్పించుకొని, ప్రజా సమస్యలపై ప్రజా ఆరోగ్యం దెబ్బతినకుండా కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు జి. మధుసూదన్ రావు, నాయకులు బి.కృష్ణయ్య, సిఐటియుపట్టణ కార్యదర్శి యలంకొళ్ల కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.


పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

పూడికతీత పనులు

ప్రజాశక్తి-ఉదయగిరి: ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలోపెట్టుకొని ఇఒ ఆర్ నరసయ్య పట్టణంలోని పలు ప్రాంతాలలో డ్రైనేజీల్లోని పూడిక వెలికితీయించారు. గురువారం పట్టణంలోని యూనియన్ రోడ్, గండిపాలెం రోడ్, సినిమాలు సెంటర్ పలు ప్రాంతాల్లో ఇటీవల ఏడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు డ్రైనేజీల్లో పూడిపోయిన చెత్తను ఆయన సిబ్బందితో వెలికి తీసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసర పరిశుభ్రత కూడా పాటించాలని పట్టణవాసులకు సూచించారు. అనంతరం సిబ్బంది చేపడుతున్న పరిశుభ్రతను ఆయన పరిశీలించి ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లి శుభ్రపరిచారు. స్థానిక ప్రజలు ఆయనను విష జ్వరాలతో భయాందోళన చెందుతున్న తరుణంలో పంచాయతీ అధికారులు కురిసిన వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలా శుభ్రపరచడం చాలా సంతోషంగా ఉందని అభినందనలు తెలిపారు.


మురుగును తొలగిస్తున్న దృశ్యం

వక్ఫ్‌బోర్డు డైరెక్టర్‌కు అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి: తనపై నమ్మకంతో ఇచ్చిన జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ పదవిని తమ ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిలబెట్టాలని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ప్రచార కార్యదర్శి శాంతి కుమారి గడియాల్ని యస్దాని అభినందించారు. గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి వైసీపీ క్యాంప్ కార్యాలయం వరకు జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ గడియాల్ని యస్దాని బాబా సంగం రాలతో మేళతాళాలతో ఊరేగింపుతో ఎమ్మెల్యే మేకపాటి నీ కలిసి పూల మాలలు శాలువాతో సత్కరించి ప్రచార కార్యదర్శి శాంతి కుమారికి పూల బొక్కెను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నియోజకవర్గంలోని ఉదయగిరి ముస్లిం నాయకులకు జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ పోస్ట్ ఉత్తమమైన నాయకుడు అందరినాను మనస్పూర్తి మంచివాడు యస్దానికి ఈ పదవి రావడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. తదుపరి ప్రచార కార్యదర్శి ఉత్తమమైన వ్యక్తికి పార్టీ పదవి కల్పించడం పదేపదే చెబుతున్న తరుణంలో ఈ పదవి అతనికి కల్పించడం మరింతగా సంతోషం కలిగించిందన్నారు. అలాగే ప్రచార కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ మైనార్టీలకు తమ ఎంతో రుణపడి ఉన్నామని నేను ప్రచార కార్యదర్శి నియమితులైన తర్వాత ఇలాంటి యస్దాని కి దక్కడ చాలా సంతోషం అన్నారు. ఇలాంటి మరెన్నో పదవులు కల్పించి ఈ ప్రాంత ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ పదవితో అందరి అభివృద్ధికి కృషి చేస్తూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటు యస్దానికి ఆమె అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మార్తూజా హుస్సేన్, నాయకులు ఉప్పుటూరు శ్రీనివాసులు, ఆత్మూల రెడ్డి, అరబ్ జబ్బర్ యస్దాని తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.


అభినందిస్తున్న ఎంఎల్ఎ మేకపాటి

ఆక్వా రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-కొడవలూరు


ఆక్వా రైతులను ఆదుకోవాలని కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి ధినేష్ రెడ్డి డిమాండ్ చేశారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఆక్వారైతులు పడుతున్న ఇబ్బందులు గురుంచి చంద్రబాబు నాయుడుకి వివరించడం కోసం ఆక్వారైతాంగాన్ని తీసుకుని మంగళగిరి రాష్ట్ర పార్టీ కార్యాలయంకు బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా మండలంలోని నార్తురాజుపాలెం పి.ఎస్.ఆర్ కళ్యాణ మండపం వద్ద ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన కరెంటు ఛార్జీలు, మేతల ధరలు విపరీతంగా పెరిగినప్పటి రొయ్యల ధరలు తగ్గిపోవడం వలన కనీసం 100 కౌంట్ 200 రూపాయలు కూడా లేకపోవడం వల్ల ఆక్వారైతాంగం మొత్తం కుదేలైందన్నారు. ఈరంగంపై ఆధారపడి జీవనం చేస్తున్న వారు అందరూ నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్వా రైతులు నష్టపోతుంటే ప్రభుత్వం వేసిన త్రిసభ్య కమిటీ ఎంచేస్తుందో అర్థం కావడం లేదన్నారు. అలానే ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు ఏమైపోయాయి తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. జేటాక్స్ వల్లే ధరలు తగ్గిపోయి రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ధరల స్థిరీకరణ నిధిని ఏ కాకులు ఎత్తుకెళ్లాయని ఎద్దేవాచేశారు. ఆక్వారైతాంగాన్ని ఆదుకోవడం కోసం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాడు ఆధ్వర్యంలో పోరాటం చేయడానికి వారికి రైతులు పడుతున్న ఇబ్బందులు వివరించడానికి కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఆక్వారైతులను చంద్రబాబు దగ్గరకు తీసుకొని పోతున్నామని, త్వరలోనే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఆక్వా రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పోలంరెడ్డి ధినేష్ రెడ్డి

ఆక్రమణ తొలగింపుల్లో వాగ్వాదం

ప్రజాశక్తి-కోవూరు

బుచ్చిరెడ్డిపాలెం మండలం, నగర పంచాయతీ పరిధిలో బుచ్చి-చెన్నూర్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ పనుల్లో భాగంగా గురువారం ఆక్రమణ తొలగింపులో పెద్ద ఎత్తున వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రభుత్వ కొలతల ప్రకారం భవనాలు ఆక్రమణలు తొలగించాలని అడిగినందుకు ఇంక రెండు అడుగులు పగలగొట్టండి రా....అని జెసిబి కాంట్రాక్టర్ మాధవ దౌర్జన్యం చేస్తున్నాడని వ్యాపారస్తులపై నోరు పారేసుకుంటు బూతులు మాట్లాడాడని వ్యాపారస్తులు మండిపడ్డారు. ఆక్రమణల తొలగింపులో అన్యాయం జరిగిందని భవన యజమానులు వ్యాపారస్తులు రోడ్డుపై బైటాయించి నిరసన తెలియజేశారు. సమాచారం అందుకున్న కమిషనర్ సంఘటన స్థలానికి రాగా వ్యాపారస్తులు భవన యజమానులు పెద్ద ఎత్తున కమిషనర్‌తో వాగ్వివాదానికి దిగారు. అసలు ఆ మాధవ ఎవరు అతని జులుం ఏంటి అని ప్రశ్నించారు. రోడ్డు విస్తరణలో భాగంగా ప్రభుత్వ స్థలం ఎంతవరకు ఉందో అంతవరకు రోడ్డు విస్తరణ పనులు చేసుకోవాలని దాని వలన మాకు ఎటువంటి అభ్యంతరం లేదని మీ ఇష్టానుసారంగా మా భవనాలు పగలగొడితే మేము ఊరుకోమని భవన యజమానులు కమిషనర్‌ను నిలదీశారు. వ్యాపారస్తులకు ఇబ్బందులు కలగకుండా రోడ్డు విస్తరణ పనులు చేస్తామని ఇప్పుడు మీ ఇష్టానుసారంగా భవనాలు పగలగొట్టడం సరికాదని వ్యాపారస్తులు భవన యజమానులు అన్నారు. దీనిపై కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల చెన్నూరు రోడ్డు ఆక్రమణ తొలగించడం జరుగుతుందని వ్యాపారస్తులు అందరూ తమకు సహకరించారని భవనాలు కొద్దిపాటిగా తొలగించడంతో వారు బాధతో మాట్లాడుతున్నారు. ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా రోడ్డు విస్తరణ పనులు చేస్తామన్నారు. మాధవ అనే వ్యక్తి జెసిబి కాంట్రాక్టర్ నగర పంచాయతీ ఉద్యోగి కాదు జెసిబి కాంట్రాక్టర్‌పై చర్యలు చేపడుతామని కమిషనర్ తెలిపారు


ఆక్రమణలోని ఇళ్లను తొలగిస్తున్న దృశ్యం

కబడ్డీ విజేతగా కావలి శ్రీసాయి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు పురపాలక పరిధిలోని ఎస్.ఆర్‌జె డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అంతర్ కళాశాలల కబడ్డీ పోటీలలో కావలి శ్రీ సాయి ఎస్.ఆర్.జే డిగ్రీ కళాశాల జట్లు విన్నర్ రన్నర్లుగా నిలిచాయి. హోరా హోరీగా సాగిన ఈ పోటీలలో శ్రీ సాయి, ఎస్ ఆర్ జె డి కళాశాల జట్లు ఫైనల్ కు చేరాయి. ఫైనల్ పోటీ సాగింది. ఈ పోటీలలో కావలి శ్రీ సాయి కళాశాల జట్టు విజేతగా నిలిచింది. నువ్వా నేనా అనే విధంగా సాగిన ఫైనల్లో ఆత్మకూరు ఎస్ఆర్జెడి జట్టు రన్నర్ గా నిలిచింది. విజేతలకు రన్నర్స్ కు కప్ , మెడల్స్ అందజేశారు. ఉదయం క్వార్టర్ ఫైనల్స్ , సెమీఫైనల్స్ , సాయంత్రం ఫైనల్ నిర్వహించి విజేతలకు బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ పిడి సిరిమావిళ్ల వెంకటేశ్వర్లు, యూనివర్సిటీ వ్యాయామ ఉపాధ్యాయులు , అధ్యాపకులు కళాశాల కరస్పాండెంట్ ఎస్ రాధాకష్ణయ్య, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-అల్లూరు: స్థానిక ఆర్‌డిఆర్ కాలనీలో గురువారం కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గడప గడప కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన గ్రామానికి చేరుకోగానే మహిళలు తమ ముంగిళ్ళ వద్ద ముగ్గులు వేసి పూలతో స్వాగతం పలికారు. యువకులు భాజా భజంత్రీలతో బాణాసంచా పేలుస్తూ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడప కార్యక్రమం 57 రోజులు దిగ్విజయంగా నిర్వహించామన్నారు. ఏ ఇంటికి వెళ్లినా జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెడుతున్న పథకాల వల్ల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి సామంతుల సురేష్ రెడ్డి, వైసిపి నాయకులు కోడూరు సాధక్ కుమార్ రెడ్డి, మేడా కష్టారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ చెంచయ్య, ఎంపిడిఒ శ్రీదేవి, నగర పంచాయతీ కమిషనర్ ఫణి కుమార్, ఆర్ఐ సుధీర్, ఎపిఎం ప్రసాద్, వ్యవసాయాధికారి వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

ప్రజాశక్తి-అల్లూరు: విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి చదువు నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు చేకూర్చాలని కాళహస్తి రాధాకష్ణ పేర్కొన్నారు. గురువారం జలదంకి మండలం, చామదల గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు 2023 మార్చి ఎగ్జామినేషన్ ఫీజు కు సంబంధించి 4,600 రూపాయలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని వివరించారు. ఏనాడు విద్యకు పేదరికం అడ్డు కాదని ఏకాగ్రతతో ఆసక్తి కనబరిస్తే ఉన్నత శిఖరాలను అవరోధిం చొచ్చని విద్యార్థులకు తెలియజేశారు. ఆయనతోపాటు రిటైర్డ్ ప్రధానో పాధ్యాయులు కొప్పు శ్రీనివాసులు, ప్రధాన ఉపాధ్యాయులు మహమ్మద్ రఫీ, సీనియర్ ఉపాధ్యాయులు ఫ్రాంక్లిన్ తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న రాధాకృష్ణ

ఆధార్ కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని వెంకన్నపాలెంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్‌వి కళాధర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రజల సౌలభ్యం కోసం ప్రభుత్వం గ్రామ సచివాలయాలు వేదికగా ఆధార్ కేంద్రాలకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ తరుణంలో పలు చోట్ల ఆధార్ స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తు న్నామ న్నారు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందించడమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. అంతేగాక ఆధార్ ఆవశ్యకత, విశిష్టత, ప్రయోజనాల గురించి కేంద్రానికి చేరుకున్న ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కలిగిరి 1, 2వ సచివాలయ కార్యదర్శులు కష్టారెడ్డి, అశోక్‌లతో పాటు సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అధికారి

రైతులకు ఈకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి-అల్లూరు: వ్యవసాయ రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని కావలి ఎడిఎ కన్నయ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రం వ్యవసాయ అధికారి కార్యాలయంలో విఎఎలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో రైతులకు సమద్ధిగా ఎరువులు ఉన్నాయని తెలియజేశారు. నవంబర్, డిసెంబర్ లలో అధికంగా వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులకు పంట నష్టం జరగకుండా పలు సలహాలు, సూచనలు అందజేయాలని కోరారు. మండలంలో రైతులు వేసిన రబీ పంటపై ఆరా తీశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎడిఎ

వేమిరెడ్డి నియామకంపై హర్షం

ప్రజాశక్తి-సీతారామపురం


వైసిపి జిల్లా అధ్యక్షుడిగా మరోసారి ఎన్నికైన రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రీజినల్ కోఆర్డినేటర్ గా మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డిల నియామకంపై రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ వైసిపి రాష్ట్ర పంచాయతీ రాజ్ వింగ్ కార్యదర్శి పిసి.అల్లూరు రాజు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వైసిపిలోని అందరినీ ఏకం చేయగల నేత వేమిరెడ్డి అని 2024 ఎన్నికల్లో వైసిపి గెలుపు కోసం ఆయన సూచనల మేరకు పనిచేస్తామన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితోనే జిల్లాలో వైసీపీ మరింత అభివద్ధి చెందుతుందన్నారు. రాజకీయంగా ఆర్థికంగా అందరితో ఆయనకు సత్సంబంధాలు ఉన్నాయని, అటువంటి వ్యక్తిని మరోసారి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక చేయడం పట్ల పార్టీ అధిష్టానానికి కతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.



దాడిచేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి-కావలి

గిరిజనులపైన, వారికీ సహకరిస్తున్న రైతు సంఘం నాయకుల పైన మరణాయుధాలతో దాడి చేసిన మూలి వినయ్ రెడ్డి, అయన అనుచరులపై ఎస్.సి., ఎస్.టి.,అట్రాసిటీ కేసు పెట్టి, కఠినంగా శిక్షించాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి, కావలి మండల కార్యదర్శి ఎం. రాధాకష్ణయ్యలు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ ఉదయగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామ శివార్లలో రోడ్డు పక్కన 40మంది గిరిజనులు తమకు దాత ఇచ్చిన నివాస యోగ్యమైన భూమిని చదును చేసుకుంటుండగా, వారి పైన, వారికీ అండగా ఉంటున్న రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య,కాశిరెడ్డి లపై మూలి వినయ్ రెడ్డి, అయన అనుచరులు కత్తులు, రాడ్లతో దాడి చేశారని, కులం పేరెత్తి దూషించారని తెలిపారు.వారిపై అట్రాసిటీ కేసు పెట్టి, కఠినంగా శిక్షించాలని, కాకు వెంకటయ్య, తదితరులకు రక్షణ కల్పించాలని కోరారు.


మాట్లాడుతున్న ఎంపిడిఒ

డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం

ప్రజాశక్తి-అల్లూరు: స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం ఎంపిడిఒ శ్రీదేవి డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివా లయ వ్యవస్థ ద్వారా ప్రజలకు విస్తత సేవలు అందించాలని కోరారు. ముఖ్యంగా సిపిఓలు, కంప్యూటర్లు, ప్రింటర్లు, సిమ్ములు, మొబైల్ ఫోన్లు కండిషన్‌లో ఉన్నాయో లేదో తెలుసుకోవాలని వివరించారు. అవి అందజేసి మూడేళ్లు దాటిందని వాటి పనితీరు మెరుగుపంచాలన్నారు. స్టేషనరీ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంబంధిత వాటిపై చర్చించారు. రేషన్ కార్డులు, పింఛన్లు, ఆధార్, క్యాస్ట్, ఇన్‌కం 35 సర్వీసులు అదనంగా ప్రభుత్వం కేటాయిం చిందని తెలియజేశారు. తదుపరి మండలం లోని సింగపేట గ్రామంలో నిర్వహించిన ఆధార్ సెంటర్ ను పరిశీలించారు.

వాగులో పడి వృద్ధుడు మృతి

ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు పురపాలక పరిధిలోని వెంకట్రా వుపల్లి గిరిజన కాలనీకి చెందిన వద్దుడు వాగులో పడి చనిపోయిన విషయ ంలో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివశంకర్ రావు తెలిపారు. బుధవారం చేపలు పట్టే క్రమంలో వద్దుని కాళ్లకు వల చుట్టుకొని నీటిలో పడి మృతిచెందాడు. గురువారం ఈ సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నారు

నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: నేటి బాలలు రేపటి భావి భారత పౌరులని డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ జైలర్ ఎస్. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. చట్టాల గురించి అవగా హన సదస్సు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు శేషాద్రి వాసు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆత్మకూరు సబ్ జైల్ డిప్యూటీ సూపరిం టెండెంట్ ఆఫ్ జైలర్ ఎస్. వెంకటేశ్వరరావు, జైలర్ జి.రవిబాబు, సబ్ జైల్ సూపరింటెండెంట్ ఎం.విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేటి బాలలు రేపటి భావి భారత పౌరులని విద్యార్థులు క్రమశిక్షణను కలిగి ఉండాలన్నారు. క్షణికావేశంలో జీవితాన్ని చిన్నాభిన్నం చేసుకుంటున్నారని, ఆవేశానికి చెడు అలవాట్లకు లోన కాకూడదని సూచించారు. వ్యసనాలు జీవితాన్ని సర్వనాశనం చేస్తాయని వాటిని మొగ్గలోనే తుంచేయాలన్నారు. మంచి స్నేహితులను ఎంపిక చేసుకోవాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యక లాపాలకు పాల్పడితే జీవితాంతం జైల్లో మగ్గి పోతా రన్నారు. విద్యార్థులు బాగా చదివి మంచి భవిష్యత్తును పొందాలన్నారు. చట్టాల గురించి అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషాద్రి వాసు, ఉపాధ్యాయులు పుల్లయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జైలర్

హైస్కూల్లో వసతులు కల్పించాలి

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణంలో 8వ వార్డు మున్సిపల్ హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు పెంచల నరసింహ, అజయ్ కుమార్‌లు మాట్లాడుతూ ఈ పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు సుమారు 650 మంది విద్యార్థులు ఇక్కడ చదువుకుం టున్నారన్నారు. ఇక్కడ విద్యార్థులకు ఉపాధ్యాయుల కొరత ఉందన్నారు. ముఖ్యంగా తెలుగుఉపాద్యాయులు లేనందున గత సంవత్సరంలో కొంత మంది విద్యార్థులుఫెయిల్ అయ్యారని ఈ సంవత్సరం కూడాపాఠశాల ప్రారంభించి5 నెలలుగ డుస్తున్నా ఇప్పటి వరకు తెలుగు టీచర్ ను నియమించలేదన్నారు. దీనివలన విద్యార్థులు బాగా ఇబ్బంది పడుతున్నారన్నారు. మనరాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఓ పక్క విద్యకు పెద్ద పీట వేస్తున్నానని చెబుతూ, నాడు- నేడు పథకం ద్వారా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న విద్యార్థులకు మాత్రం పూర్తి స్థాయిలో వసతులు, విద్య కలిపించడంలో విఫలమైందన్నారు. ఈ విధంగా విద్యార్థుల భవిష్యత్తుతో ఆడు కోవడం చాలా అన్యాయమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయ కులు పసుపులేటి శ్రీనివాసులు, పాశంకోటేశ్వ రరావు, రాకెష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి- బిట్రగుంట: బోగోలు మండలం ఏపీ కండ్రిగ మాజీ సర్పంచ్ చల్ల సీతయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం విధితమే. గురువారం ఆయన ఉత్తర క్రియలలో రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్రావు మాట్లాడుతూ సీతయ్య సర్పంచిగా గ్రామంలో ఎన్నో మంచి పనులు చేశాడని, గ్రామస్తులకు కుటుంబ సభ్యులకు ఆయన లేని లోటు ఎవరు తీర్చలేనిదని పేర్కొన్నారు. ఆయన వెంట మాజీ కావలి ఏఎంసీ చైర్మన్ దేవరాల సుబ్రమణ్యం, ఎస్ ఆర్ సి పి మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ఎన్న బత్తిన వెంకటేశ్వర్లు, శేషాద్రి యాదవ్, సుధీర్ బాబు, షమీ ఉల్లా, చిలక జయరాం, ఎస్.కె రఫీ, టిడిపి నాయకులు తదితరులు గ్రామస్తులున్నారు.


మాట్లాడుతున్న ఎంపి

నిత్యావసర వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

సంయుక్త సేవా సంస్థ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో గురువారం స్థానిక పెంకుల ఫ్యాక్టరీలో గత కొన్ని సంవత్సరాలుగా వికలాంగురాలైన బాధితురాలు బంగారమ్మకి సంస్థ సభ్యుల సహకారంతో నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు బియ్యం, దుప్పట్లు వితరణ చేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకఅధ్యక్షుడు సురేంద్ర, గౌరవ సభ్యులు ఎం. అజిత్ బాబు, షేక్.నాగూర్ బాషా పాల్గొన్నారు.


సరుకులు అందజేస్తున్న దృశ్యం

కలెక్టర్‌ను కలిసిన ఎంపిటిసి సభ్యులు

ప్రజాశక్తి-వింజమూరు

పట్టణంలో ఎన్నడూ లేని విధంగా ఎంపిడిఒకి వ్యతిరేక మండల ఎంపీటీసీ సభ్యులు కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. వివరాల్లోకెళ్తే.. వింజమూరు పట్టణంలో ఎంపీడీఓ స్వరూప రాణి ఎంపీటీసీలకు తగినంత గౌరవం ఇవ్వడం లేదని ఎంపీటీసీ సభ్యులు కలెక్టర్ వద్ద వాపోయారు. ప్రజల సమ స్యలు పరిష్కరించడానికి రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన తమ పట్ల ఇటువంటి వైఖరి అవలంభించడం ఎంపీడీవో కి తగదని వారు తెలియజేశారు. చిత్తూరు జిల్లాకు సంబంధించిన స్వరూప రాణి ఇఒపిఆర్‌డిగా విధులు నిర్వహిస్తూ వింజమూరు మండలం ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు చేపట్టి మండలంలో తనకు అనుకూల వ్యక్తులకు మాత్రమే గౌరవిస్తూ ప్రజల చేత ఎన్నుకోబడిన మాకు గౌరవం ఇవ్వటం లేదు. ప్రజల కోసం పనిచేయాల్సిన ఎంపిడిఒ ఎటు వంటి అభివద్ధి పనులు చేపట్టారు తెలియజేయాలన్నారు. తాను వచ్చాక కోటి రూపాయలు పని బిల్లులు పెట్టారని చెబుతున్న ఎంపీడీఓ ఎవరికి లబ్ధి చేకూర్చారు ప్రజలకు తెలియజేయాలని వారు అడిగార


మాట్లాడుతున్న దృశ్యం

విద్యార్థుల పేర్లు నమోదు

ప్రజాశక్తి-కావలి

ఎంఎస్ఆర్. డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ప్రకతి విపత్తుల సమయంలో స్వచ్ఛంద సేవా చేయడానికి సిద్ధంగా ఉన్న విద్యార్థులు పేర్లు నమోదు చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం యూత్ అధికారి ఎ.మహీంద్రా రెడ్డి మాట్లా డుతూ ప్రకతి విపత్తుల సమయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేసే సేవ కార్యక్రమలలో భాగం అవుతునందుకు అందరికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.ఉమ, వైస్-ప్రిన్సిపల్ కిరణ్, యువ కేంద్రం వాలంటీర్ డి. రమేష్‌బాబు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహీంద్ర

ఘనంగా కళ్యాణమహోత్సవం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలం డీసీ పల్లిలో కార్తీక మాసం చివరి రోజైన బుధవారం శివపార్వతుల కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. నిర్వాహకులు గోపిరెడ్డి వెంగళ రెడ్డి కష్ణకుమారిలు ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి యాత్రికులు అధిక సంఖ్యలో తరలొచ్చారు.

వెన్నెల కంటి సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

గిరిజనుల భవిష్యత్తుకు పద్మ భూషణ్ వెన్నెల కంటి రాఘవయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని, రాష్ట్ర గిరిజన సేవా సంఘం అధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో పద్మభూషణ్ వెన్నెలకంటి రాఘవయ్య 41వ వర్ధంతి సందర్భంగా మండలంలోని నరసాపురం గిరిజన కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల అభ్యుదయానికి వెన్నెల కంటి రాఘవయ్య చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సేవా సంఘం అధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి ఏందోటి సురేంద్ర, కోనేటి ప్రమీల, హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి హరికష్ణ, పరంధామయ్య, వినాయకరావు, గిరిజనులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో పూజలు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలో వెలసి ఉన్న గ్రామ దేవత అంకమ్మ తల్లి కి మాకిరెడ్డి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో పొంగళ్లు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


కంటిపరీక్షలు చేస్తున్న డాక్టర్

ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి-కొడవలూరు

శ్రీవేంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో ఉచిత కంటి పరీక్షలు ఎన్ఎస్ఎస్ యూనిట్ గురువారం స్మార్ట్ విజన్ ఐ ఆస్పత్రి నెల్లూరు వారి సహకారంతో నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పి. కుమార్ బాబు తెలిపారు. వైద్యబృందం సుమారు 350 మంది విద్యార్థులకు, సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించి వారికి తగు సూచనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పినట్లు తెలిపారు. ఆస్పత్రి వైద్యబందానికి కళాశాల చైర్మన్ డాక్టర్ పెనుబల్లి బాబునాయుడు,కళాశాల డైరెక్టర్లు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ జెడ్‌టి సుబ్రహ్మణ్యం, సి.డి.ఇ సెల్ ఆఫీసర్ ఎస్.నర్మద, వైద్యబందం డి. సందీప్, సిహెచ్.ఇ. వెంకటేష్ వీరితోపాటు అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.